


# జర్నలిస్టు కథలు

## జొన్నలగడ్డ రాధాకృష్ణ

గవర్నమెంటుల్ని కూల్చడం అపోజిషన్ వాళ్ళ డ్యూటీ అని అంబేడ్కర్ రాజ్యాంగంలో రాశాడని ఎవరో చెప్పగా విన్నాడు అపోజిషన్ లీడర్ తారకరావు.

కానీ పాలకవక్షం శోక్‌దల్ వాళ్ళు ఇలా చేస్తున్నారేం? అపోజిషన్ వాళ్ళకి రాజ్యాంగం ప్రసాదించివాక్కుల్ని కూడా వాళ్ళే ఉపయోగించుకుని వాళ్ల గవర్న మెంటుల్ని వాళ్ళే కూల్చేసుకుంటే ఇంక అపోజిషన్ వాళ్ళు చేసే పనేమిటి? పోనీ బజారెక్కి తిడదామా అంటే ఆ పనీ వాళ్ళే చేసేను కుంటున్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగం ప్రకారం ఒ ఖ్ఖ పని కూడా జరగటం లేదనీ, పాలక పక్షం వారు అపోజిషన్ వాళ్ళకి ఛాన్సివ్వకుండా వాళ్ళ గవర్నమెంటులు వాళ్ళే కూల్చేసుకుంటున్నారు గనక వెంటనే ఇక్కడ రాష్ట్రపతి పాలన పెట్టాలని తారక రావు డిమాండ్ చేశారు.

గవర్నమెంటుల్ని అపోజిషన్ వాళ్ళే కూల్చాలంటూ రాజ్యాంగంలో ఎక్కడా రాయలేదని, సినిమాల్లో మూడోరీల్లో చచ్చిపోయే వేషాలు మాత్రమే వొస్తున్నందువల్ల మెడ్రాస్ నించి మకాం మార్చి రాజకీయాల్లో జొరవడి పోయిన తారకరావు ఒళ్ళు దగ్గిర పెట్టుకు మాట్లాడ్డం మంచిదని రాజ్యాంగం ఎవరి చేతైనా చదివించుకోమనీ రూలింగ్ పార్టీవాళ్ళు సలహా ఇచ్చారు.

ఇలా ఒకళ్ళనొకళ్ళు రోజూ శక్తికొద్దీ తిట్టుకుంటున్నారు వంతులవారీగా.

ప్రజాగోల సర్క్యులేషన్ మేనేజర్ ఆనందరావు ఆనందానికి అవధుల్లేవు. సర్క్యులేషన్ యమాగా పెరిగిపోతోంది. సర్క్యులేషన్ పెరగడానికి ప్రధాన కారణం తన కవిత్వమూ ఎడిటోరియల్స్ మాత్రమే అయినవ్పటికీ సర్క్యులేషన్ మేనేజర్ ఘనత కూడా కొంత వుందని ఎడిటర్ త్రియంబకం ఒవ్పుకున్నాడు. కాస్త జీతం కూడా పెంచాడు.

ఈ మధ్య సబెడిటర్లూ, రిపోర్టర్లూ ఇళ్ళకి పేపర్ తీసుకెళ్ళడం లేదు.

పేపరు చదివి పిల్లలు దిమాలిన తిట్లన్నీ నేర్చుకుంటున్నారు. మరీ మంచిది అని సర్క్యులేషన్ మేనేజర్ ఆ కాపీలు కూడా అమ్మేసు కుంటున్నాడు.

రెండో ముఖ్యమంత్రిని దింపడానికి రెండో వరిశీలకుల జట్టు వచ్చింది. మొదటిసారి వొచ్చి ముఖ్యమంత్రి గూండాల చేతుల్లో తన్నులు తిన్న మొదటి బృందం సభ్యులు ఇంకా ఆస్పత్రిలోనే వున్నారు. ఈసారి వరిశీలకుల పేర్లు రహస్యంగా వుంచారు. వాళ్ళెక్కడ దిగేదీ కూడా చెప్పలేదు. బీహార్ నించి ప్రత్యేక శిక్షణ పొందిన గూండాల్ని వాళ్ళకి కావలాగా పంపారు.

"ఈ వరిశీలకవు చచ్చినాళ్ళు ఎక్కడ తగలడ్డారయ్యా. ఈ పోలీసు నాయాళ్ళు ఏం చేస్తున్నారు?" అని అరిచాడు ముఖ్యమంత్రి.

వరిశీలకుల కోసం ప్రత్యేకంగా గుల్బర్గానించి గూండాల్ని రప్పించాడు ముఖ్యమంత్రి. వాళ్ళు రోజూ సీసాలు సీసాలు విస్కీ తాగేస్తున్నారు. సిటీలో కోళ్ళన్నీ రోస్టులుగా ఇతర తినుబండా రాలుగా మారిపోతున్నాయి తప్పితే వరిశీలకుల జాడ లేదు.

"వరిశీలకులని తన్నించడానికి ప్రత్యేకంగా గూండాల్ని పిలిపించేసరికి పోలీసులు చిన్నబుచ్చుకున్నట్టున్నారు సార్. 'అన్నిటికీ గూండాల్ని పిలిపించుకుంటే ఇహ మేం వున్నదేనికి' అన్నాడు సార్ కమిషనర్" అని చెప్పాడు పి.ఏ.

"వాళ్ళనా, ఆ పోలీస్ గాళ్ళని చచ్చినా నమ్మను. అనల్నా కొంప ముంచిందే వాళ్ళు. సరే చూద్దాం ఎన్నాళ్ళు తప్పించుకుంటారో. నన్ను దింపాలంటే పార్టీ మీటింగ్ పెట్టాల్సిందేగా. అప్పుడే తన్నిస్తా" అన్నాడు ముఖ్యమంత్రి.

ఈసారి వచ్చిన పార్టీ వరిశీలకులు ముఖ్యమంత్రికన్నా నాలుగాకులు ఎక్కువే చదివారు. అసలు పార్టీ మీటింగే పెట్టలేదు: ఎక్కడో అజ్ఞాత ప్రదేశంలో కూచుని పార్టీ ఎమ్మెల్యేలని ఒక్కొక్కళ్ళనీ పిలిచి మాట్లా డామనీ వారంతా సుందరావు పేరు చెప్పారు గనక అతన్ని ముఖ్యమంత్రిగా సెలక్ట్ చేశామనీ రేడియో, టెలివిజన్లలో ప్రకటించారు. గవర్నర్‌కి లెటరిచ్చారు. సుందరావు ఒక్కడికే తెలుసు తను ముఖ్యమంత్రి అవుతున్నట్టు— నూటేకేసులతో డబ్బు పంపించినందువల్ల.

పాత ముఖ్యమంత్రి లబోదిబోమన్నాడు. గుల్బర్గా నించి తెప్పించిన రౌడీల్ని, పోలీసులని, పత్రికల వాళ్ళని అందర్నీ శక్తికొద్దీ తిట్టాడు. విపరీతంగా విస్కీ తాగేసి విరుచుకు పడిపోయాడు.ఇన్ని చేసినా కొత్తముఖ్యమంత్రి రాకుండా ఆపలేకపోయాడు.

ఇన్నాళ్ళూ తన వెనక తిరిగిన ఎమ్మెల్యేలు మంత్రులూ అంతా ప్లేటు ఫిరాయించేశారు. కొత్త ముఖ్యమంత్రి పంచన చేరేశారు.

"ఒరేయ్ సుందర్రావ్! నీ గవర్నమెంటు ఎన్ననాళ్ళుంటుందిరా. నాల్రోజులు చూస్తారు పదవులు రాకపోతే వాళ్ళు నిన్ను గూడా దింపేస్తారు. ఈ ఎమ్మెల్యేలని మెప్పించడం నా తరమే కాకపోతే నీ తరం ఏమవుతుంది" అని గట్టిగా అరిచాడు దిగిపోయిన ముఖ్యమంత్రి.

"సెంటర్‌లో ఏదైనా ట్రై చేస్తే పావుంటుందేమో సార్" అన్నాడు సూట్‌కేసు సద్దుకుంటున్న పి.ఏ.

"సెంటర్‌లో మన పార్టీ లేదురా చిల్లర నాయాలా" పేపరు కూడా చదవని నీలాంటి వాళ్ళని పెట్టుకునేరా నే దివాలా తీశా చెంబేడీ నా కొడకా" అన్నాడు దిగిపోయిన ముఖ్యమంత్రి.

"సార్ మాటలు జాగర్తగా రానియ్యండి" అన్నాడు పి.ఏ. కరుగ్గా.

దిగిపోయిన ముఖ్యమంత్రికి వొళ్ళు మండిపోయింది.

"బావమర్దివి గదా అని పి.ఏ.గా పెట్టుకుంటే నన్ను ముంచేసింది గాక అంతమాటంటావురా. నిన్ను కాల్చిపారేస్తా" అని లోపలికి గన్ను తేవడానికి వెళ్ళాడు.

పి.ఏ. అర్జెంటుగా పెట్టెపుచ్చుకుని పారిపోయాడు.


******

'ముఖ్యమంత్రి మారి అప్పుడే వారం రోజులయిపోయింది. ఇంకా ఎవడూ తిట్టడం లేదేవిటి చెప్మా' అని నిట్టూర్చాడు సర్క్యులేషన్ మేనేజర్ ఆనందరావు.

అతనికి చాలా వర్రీగా వుంది. ఏజంట్లు అప్పుడే కాపీలు తగ్గించమని ఆర్తనాదాలు చేస్తున్నారు. దిగిపోయిన ముఖ్యమంత్రి ఆత్మహత్యయినా చేసుకుంటాడేమోనని ఆశపడ్డాడు. కానీ వారం అయినా ఆయన ఆ ప్రయత్నం చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు.

పాత ముఖ్యమంత్రి సొంతంగా వో పార్టీ పెట్టే అవకాశం వుంది అని రాసిపడేశాడు స్టార్ రిపోర్టర్ గుర్నాధం సర్క్యులేషన్ మేనేజర్ పోరుపడలేక.

వాడామర్నాడే స్టేట్‌మెంట్ ఇచ్చాడు "క్రమశిక్షణ గల సైనికుడిలా పార్టీలోనే వుంటా. బయటికి పోయే ప్రసక్తిలేదు" అని.




ఇలా దేశం ప్రశాంతంగా వుంటే పేపర్లు ఎలా అమ్ముడు పోవాలి అని దిగులు పడిపోతున్నాడు సర్క్యులేషన్ మేనేజర్.

"పాత బస్తీలో కత్తిపోట్లుం లేవా?" అని అడిగాడు ఆశగా.

"పాతబస్తీలో ఈ మధ్య బ్లేళ్ళతో కూడా గీసుకోవటం లేదు. ఏం లాభం లేదు గురూ మరో వారం దాకా వార్తలు కూడా లేవు. కొత్తముఖ్యమంత్రి మంత్రి వర్గం విస్తరణ గురించి ఆలోచించడానికి అమెరికా వెళుతున్నాడు. శోక్‌దళ్ అధిష్ఠానవర్గం ఈసారి న్యూయార్క్‌లో సమావేశం అవుతోంది. ఢిల్లీలో పెడితే అందరూ అక్కడికే వెళ్ళి చెట్ల కింద కూచుంటున్నారు మంత్రి ఇస్తావా చస్తావా అని– అంచాత ఈసారి ఈ అయిడియా వేశారు" అన్నాడు గుర్నాధం.

ఈలోగా ఎడిటర్ త్రయంబకం సుడిగాలిలా దూసుకు వచ్చాడు.

పగలు సెంటర్లో నిలబడి వికటాట్టహాసం చేసి చెప్పాడు అధికార పార్టీ వారం రోజులపాటు ప్రశాంతంగా వుండటానికి అసలు కారణం.

సుందర్రావు ముఖ్యమంత్రి కాగానే తను రాసిన ఎడిటోరియల్‌లో ఈ అసమ్మతి ప్రాబ్లం వల్ల అభివృద్ధి కుంటుపడి పోతోందని స్పష్టం చేశాట్ట. దాంతో అధికార పార్టీవాళ్ళకి బుద్ధొచ్చేసి, లెంపలు వేసుకుని ఇహ చచ్చినా ఇలాంటి ఛండాలప్పన్లు చేసి త్రయంబకం గారికి కోపం తెప్పించరాదు అని డిసైడ్ చేసేసుకున్నారట.

గుర్నాధం నవ్వాపుకోలేక హాల్లోంచి అర్జంటుగా బయటికి పారిపోయాడు.

న్యూసెడిటర్ సుబ్బారావు ఒక్క క్షణం తీవ్రంగా ఆలోచించాడు– పారిపోడం మంచిదా కాదా అని. అన్ని విధాలా పారిపోడమే శ్రేయస్కరమని డిసైడ్ సేసుకుని ఆ ప్రయత్నంలో వుండగా త్రయంబకం అతని భుజాలు పట్టుకుని కుర్చీలో కూచోపెట్టేశాడు "నీతో మాట్లాడాలి ఇక్కడే వుండు కాసేపు" అంటూ.

సుబ్బారావు వుధృతంగా వచ్చిన నవ్వుని,

దగ్గగా కన్వర్ట్ చేసి, అది కంట్రోల్ గాక నానా బాధా వడ్డాడు.

నర్క్యులేషన్ మేనేజర్ మాత్రం ఇవేం పట్టించుకునే వరిస్థితిలో లేడు. త్రయంబకాన్ని కాకావట్టడమే అతగాడు తన జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాడు.

"భలే రాశారు సార్ ఎడిటోరియల్. ఏజంట్లనించి ఒకటే ఫోన్లు. మిగతా ఎడిటర్లూ రాస్తారు గానీ ఇంత వవర్‌ఫుల్‌గా వుండదు. అంచాతే ఎవళ్ళూ వట్టించుకోరు. అపోజిషన్ లీడర్ తారకరావుగారు కుమిలిపోతున్నాట్ట. త్రయంబకంగారు ఇలా చీల్చి చెండాడినందువల్ల గదా శోక్‌దళ్ వాళ్ళు కొట్టుకోడం మానేసింది. ఇలా అయితే నేనెలా ముఖ్యమంత్రినయ్యేది అని కనబడ్డ వాళ్ళందరితో చెవుతున్నాట్ట. కానీ వాళ్లు కొట్టుకోకపోతే మనక్కూడా కాస్త నష్టమే సార్. ఎంచేతంటే అలాంటి వార్తలుంటేనే మన సేల్స్ పెరిగేది" అన్నాడు త్రయంబకంకేసి అరాధనా భావంతో చూస్తూ.

త్రయంబకం సోక్రటీస్‌లా గంభీరంగా నవ్వాడు.

"మన నర్క్యులేషన్ కోసం అవతలి వాళ్ళు కొట్టుకు చావాలని, బజారెక్కి బండ బూతులు తిట్టుకోవాలనీ కోరుకోరాదు నాయనా. నర్క్యులేషన్ పెరగడానికి వేరే మార్గాలున్నాయి. ఉదాహరణకి విద్యా విధానం మీద ఎడిటోరియల్ రాశాననుకో మొత్తం స్టూడెంట్సూ- వాళ్ళ తలిదండ్రులు, టీచర్లు యావన్మందీ పేవరు ఎగరేసుకుపోతారు. అలాగే సారా నమస్య మీద నాలుగు వద్యాలు రాసివడేశాననుకో ఆ దెబ్బకి మహిళాలోకం అంతా మన పేవరే కొంటుంది."

జుట్టుపీక్కోవాలన్న కోరికని అతికష్టం మీద అదుపు చేసుకున్నాడు నుబ్బారావు.

నర్క్యులేషన్ మేనేజర్ కూడా గతుక్కుమన్నాడు. కొంవదీసి మునలాడు అన్నమాట నిలబెట్టుకుని వద్యాలు రాసివడేశాడంటే కొంవ మునుగుతుంది. ఇవ్వటికే ఏజంట్లు గొడవ పెడుతున్నారు- డైలీ పేవర్లో ఈ వద్యాలు పైత్యం ఏవిటని.

"అంతదాకా అక్కర్లేదు సార్. మీరు గతంలో రాసిన వద్యాలు వల్ల ఇవ్వటికే



మూఢ విశ్వాసం అంటే అంతగా తెలీదు నాకు. కాని నా వెంట ఏదో అద్భుత ఆత్మ వున్నట్లు ఫీల్ వేస్తాను. అది నా వెంటే వుంటూ నా భవిష్యత్తుకి మార్గదర్శకత్వం వహిస్తుంది. నేను నటించే చిత్రాలను హిట్ లేదా ఫ్లాప్ కూడా అదే వేస్తుందని నేను నమ్ముతాను.

రిషికపూర్

మహిళాలోకం అంతా మన పేవరే కొంటోంది సార్" అన్నాడు కంగారుగా.

"ఇవ్వుడిక రాయబోయే వద్యాల వల్ల ఇతర పేవర్లు కొనుక్కుంటారు" అనబోయి ఎందుకయినా మంచిదని ఆగిపోయాడు నుబ్బారావు.

"ఇవాళ ఇండస్ట్రియల్ పాలసీ మీద ఎడిటోరియల్ రాస్తున్నా. నిన్న రాత్రి ప్రధానమంత్రి ఫోను చేసి కొత్త పాలసీ గురించి నలహాలడిగాడు. ఎడిటోరియల్ రాస్తా చదువుకోమని చెప్పా" అన్నాడు త్రయంబకం నుబ్బారావు నుద్దేశించి.

ఇందాకే పారిపోనందుకు దిగులు బడ్డాడు నుబ్బారావు. ఈసారి వచ్చిన నవ్వుని దగ్గుగా మార్చే ప్రయత్నం ఫలించనందువల్ల బీభత్సంగా నవ్వేశాడు.

త్రయంబకం నిర్ఘంతపోయాడు.

"అదేవిటోయ్ అలా నవ్వుతావేం" అన్నాడు చిన్నబుచ్చుకుంటూ.

"నవ్వక ఏంచైమంటారు సార్. ఏవీ తెలియని వాళ్ళంతా ప్రధానమంత్రులై కూచుంటున్నారు. మీ నలహాలతో దేశాన్ని నడువుతున్నారు. ఇన్ని తెలిసిన మీరేమో ఇలా ఎడిటోరియల్స్ రాయడానికీ ప్రజాసేవకీ అంకితమైపోయారు. బుర్రలేని వాళ్ళు దేశాన్నేలుతుంటే నవ్వురాకేం చేస్తుంది సార్" అన్నాడు.

త్రయంబకం నంబరవడిపోయాడు.

"వదిమంది వోట్లేస్తే ఎవడన్నా ప్రధానమంత్రి కావచ్చు. కానీ ఒహ వత్రిక్కి ఎడిటర్ కావాలంటే ఆషామాషీ కాదు గదా. అంచాత నా వుద్దేశంలో ప్రధానమంత్రి పోస్టుకన్నా ఎడిటర్ పోస్టే గొవ్పది" అన్నాడు.

ప్రజాగోల స్టాఫ్ యావన్మందీ ఆయనతో ఏకీభవించేశారు. ఆనందరావైతే మరీను. కారెక్టర్ యాక్షన్ చేసేశాడు.

అంతలో గుర్నాథం చెమటలు కక్కుకుంటూ వచ్చాడు.

"అపోజిషన్ లీడర్ తారకరావుగాణ్ణి వట్టకునేనరికి తలప్రాణం తోక్కి వచ్చింది. ముఖ్యమంత్రి అమెరికా వెళిపోతున్నాడంట వారం రోజులు రెస్టు తీసుకువచ్చుగదా అని వీడు ఆశ్రమానికి వెళిపోయాట్ట. అమెరికా వెళ్ళడాన్ని ఖండించాలయ్యా స్వామీ అని నే చెపితే తప్ప వాడికి అర్థం కాలేదు. హొచ్చాక ఖండిద్దాంలే అనుకున్నాడట. మనకివాళ వార్తలే లేవు గదా అంచాత ఇవాళే ఖండించమని ఫోన్లో స్టేట్‌మెంట్ తీసుకున్నా. ఇవాళ్టికి బానర్ హొచ్చేసింది" అన్నాడు స్టేట్‌మెంట్ నుబ్బారావు చేతికిస్తూ.

అందులో ఈ క్రింది విధంగా వుంది.

"శోక్‌దళ్ వాళ్ళ అధిష్ఠాన వర్గం మీటింగు న్యూయార్క్‌లో పెట్టి తెలుగువాడి వరువును బజారుపాలు చేశారు. ఇలా అమెరికాలో మీటింగులు పెట్టడం మన నంస్కారం కాదు. గతంలో శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణువుగానీ, శాతవాహనులు గానీ వాళ్ళ మీటింగులు ఎవ్వుడూ అమెరికాలో పెట్టియుండలేదు. జార్జిబుష్ కూడా వాళ్ళ మీటింగ్ హైదరాబాద్‌లో పెట్టుట లేదు. అందువల్ల ఈ లంచగొండి వందికొక్కుల ప్రభుత్వాన్ని వెంటనే రద్దుచేసి రాష్ట్రంలో కొత్తగా ఎన్నికలు పెట్టాలి."

"మరి ముఖ్యమంత్రి రియాక్షన్ కనుక్కోలేదూ" అన్నాడు నుబ్బారావు.

"ఆహా! కనుక్కున్నా 'వాడి పిండాకుడు' అన్నాడు" అని చెప్పాడు గుర్నాథం.

"వాడి అనడం బావుండదుగానీ- ప్రతివక్ష నాయకుడి విమర్శకు ముఖ్యమంత్రి న్పందిస్తూ వారి పిండాకుడు అన్నారు అని రాసెయ్" అన్నాడు నుబ్బారావు.

'రైటో' అన్నాడు గుర్నాథం.